DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 07-04-2026

## ఏజెన్సీ అభివృద్ధియే పోలీసుల లక్ష్యం

- ఐదు గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్
- ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ఆదివాసీలకు చేరవేస్తాం: ఏఎస్పీ వెల్లడి

11





# భరితెగిస్తున్న మట్టి మాఫియా

## పట్టపగలే గుట్టను తవ్వేస్తున్నారు






- కనుమరుగవుతున్న దర్గా గుట్ట
- ట్రక్కుకు రూ.10 వేలు వసూలు
- అక్రమార్కులకు అవినీతి అధికారుల అండదండలు
- అందుకే చర్యలు తీసుకోలేదని ఆరోపణలు
- అక్రమ సొమ్ములో అధికారులు భాగస్వాములే

మట్టి మాఫియా భరితెగిస్తుంది రాత్రులు పగలు తేడా లేకుండా అక్రమంగా మట్టి తవ్వేస్తుంది అక్రమార్కులు యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా చేస్తున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహారిస్తునారు పట్టపగలే అధికారుల కళ్లముందే అక్రమార్కులు మట్టి తవ్వకాలు జరుపుతున్న అధికారులు వారి పై చర్యలు తీసుకోకపోవడం అధికారుల అవినీతికి అద్దం పడుతోంది చివరికి అక్రమార్కులకు గుడి బడి అనే తేడా కూడా లేకుండా పోయింది దర్గా గుట్ట అని తెలిసిన అక్రమార్కులు వారి అక్రమ మట్టి తవ్వకాలని మాత్రం ఆపలేదు దేవుడు అంటే ఏ మాత్రం లెక్కలేకుండా చేస్తున్న అక్రమ వ్యాపారాన్ని ఆ దేవుడు సైతం క్షమించడనే విమర్శలు వినిపిస్తున్నాయి ఒక్కో ట్రక్కుకి రూ.10 వేలు చొప్పున వసూలు చేస్తూ ప్రభుత్వాదాయానికి భారీగానే గండి కొడుతున్నారు అనే విమర్శలు ఉన్నాయి

షాద్ నగర్, ఏప్రిల్ 6,(డిడి9 వార్త)

2

## డాక్టర్ లేని దవాఖాన - అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

- నెలరోజుల క్రితం ప్రసూతి సెలవులో వెళ్లిన డాక్టర్
- నేల రోజులుగా రోగులకు నర్సులే దిక్కు
- రోగుల ప్రాణాలంటే లెక్కలేదా?
- ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేత మన్నే నవీన్ ముదిరాజ్

10





## నాణ్యతమైన ఆహారంతోనే మెరుగైన జీవనం సాధ్యం

- ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

12



మట్టి మాఫియా భరితెగిస్తుంది రాత్రులు పగలు తేడా లేకుండా అక్రమంగా మట్టి తవ్వేస్తుంది అక్రమార్కులు యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా చేస్తున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తునారు పట్టపగలే అధికారుల కళ్లముందే అక్రమార్కులు మట్టి తవ్వకాలు జరుపుతున్న అధికారులు వారి పై చర్యలు తీసుకోకపోవడం అధికారుల అవినీతికి అద్దం పడుతోంది చివరికి అక్రమార్కులకు గుడి బడి అనే తేడా కూడా లేకుండా పోయింది దర్గా గుట్ట అని తెలిసిన అక్రమార్కులు వారి అక్రమ మట్టి తవ్వకాలని మాత్రం ఆపలేదు దేవుడు అంటే ఏ మాత్రం లెక్కలేకుండా చేస్తున్న అక్రమ వ్యాపారాన్ని ఆ దేవుడు సైతం క్షమించడనే విమర్శలు వినిపిస్తున్నాయి ఒక్కో ట్రక్కుకి రూ.10 వేలు చొప్పున వసూలు చేస్తూ ప్రభుత్వాదాయానికి భారీగానే గండి కొడుతున్నారు అనే విమర్శలు ఉన్నాయి




# భరితెగిస్తున్న మట్టి మాఫియా

## పట్టపగలే గుట్టను తవ్వేస్తున్నారు

- కనుమరుగవుతున్న దర్గా గుట్ట
- ట్రక్కుకు రూ.10 వేలు వసూలు
- అక్రమార్కులకు అవినీతి అధికారుల అండదండలు
- అందుకే చర్యలు తీసుకోలేదని ఆరోపణలు
- అక్రమ సొమ్ములో అధికారులు భాగస్వాములే

**షాద్ నగర్, ఏప్రిల్ 6,(డిడి9 వార్త)**

షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ మండల పరిధిలోని సంఘ్యం గ్రామంలో మట్టి మాఫియా బహిరంగంగా దోపిడీకి తెగబడుతోంది. గుట్టపై దర్గా, గుడి ఉన్నా కూడా ఏమాత్రం భయం లేకుండా రాత్రింబవళ్లు తవ్వకాలు కొనసాగిస్తున్నా--- అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుంది ప్రధాన రహదారి పక్కననే ఉన్న ప్రాంతం నిత్యం జనసంచారం ఉండే ప్రాంతం అందరికళ్లకు కొట్టొచ్చినట్టు కనపడే అవినీతి తంతు ఆ శాఖ అధికారులకు మాత్రం కనిపించకపోవడం విశేషం.ఒక్క ట్రిప్పుకు రూ.10,000 వరకు వసూలు చేస్తూ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు పలుమార్లు పిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఏ మాత్రం స్పందించకపోవడంతో అధికారులు భారీ ఎత్తున ముడుపులు పుచ్చుకుని నిశ్శబ్దంగా ఉన్నారనీ స్థానికులు ఆరోపిస్తున్నారు ఇంత పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుంటే సంబంధిత ఉన్నతాధికారులకు సైతం ఈ విషయం వెళ్తుందనే నిజాన్ని సంబంధిత శాఖాధికారులు మర్చిన ట్టున్నరు లేదంటే ఇన్నాళ్లుగా సాగుతున్న ఈ అక్రమ వ్యవహారానికి చరమ గీతం పడేవారు లేదా ముడుపులు పుష్కలంగా అందడంతో అక్రమ సొమ్ము మీద ఉన్న ఆసక్తి వారి అధికారాలను మర్చిపోయేలా చేస్తుందో మరీ అందుకే కాబోలు అధికారులు అండదండలతో అక్రమ మట్టి వ్యాపారం అక్రమార్కులకు సిరుల వర్షం కురిపిస్తుందంటున్నారు స్థానికులు.ప్రభుత్వ శాఖలో ఉంటూ కంచె చేనును మేసిన చందంగా అధికారులు అక్రమార్కులు ఇచ్చే




ముడుపులకు ఆశ పడి ప్రభుత్వాదాయానికే గండి కొడుతున్నారు అనే ఆరోపణలు వస్తున్నాయి పవిత్ర స్థలంగా భావించే దర్గా గుట్టనే ఇలా స్వాహా చేస్తుంటే--- రేపు గ్రామ భద్రత, పర్యావరణం పరిస్థితి ఏంటి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని అక్రమార్కుల పని పట్టాలని అవినీతి అధికారుల అంతు చూడాలని ప్రాంత వాసులు ముక్త కంఠంతో కోరుతున్నారు



# కుసుంబాయి తండాలో అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహణ



**జనగామ, ఏప్రిల్ 6(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం పరిధిలోని కుసుంబాయి తండా గ్రామ అంగన్వాడి కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు బాలమృతాన్ని సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంగన్వాడి టీచర్ మూడ్ లలిత ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం యాదలక్ష్మి, ఆశా వర్కర్ కొర్ర మంజులతో పాటు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల ప్రాథమిక విద్యాభివృద్ధిలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

# నల్ల గుంటలో ఘనంగా బిజెపి వ్యవస్థాపక దినోత్సవం

**డీ డీ 9 వార్త, ములుగు :**



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగుంట గ్రామంలో మేరుగు కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ భూక్య జవహర్లాల్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1951లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఢిల్లీలో భారతీయ జనసంఘ్‌ను స్థాపించడంతో ఈ పార్టీ మూలాలు మొదలయ్యాయని తర్వాత 1977లో, జనసంఘ్ ఇతర పార్టీలతో విలీనమై జనతా పార్టీగా ఏర్పడి కొన్ని కారణాలవల్ల ,చివరకు, 1980 ఏప్రిల్ 6న, అటల్ బిహారీ వాజ్‌పేయ్ నాయకత్వంలో కొత్త భారతీయ జనతా పార్టీ ఏర్పడిదాని ఆయన పార్టీకి దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆయన అన్నారు.ఈ ప్రయాణంలో ఎంతో మంది మహానుభావుల త్యాగం, కృషి ఉందని ముఖ్యంగా అటల్ బిహారీ వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ వేసిన బలమైన పునాదుల పై ఈ పార్టీ ఎదిగింది అని ప్రస్తుతం నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత గౌరవాన్ని సంపాదిస్తోంది. “వికసిత భారత్ 2047” లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారు డిజిటల్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతకు అవకాశాలు పెరిగాయి. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతులు, సాంకేతిక రంగాలలో దేశం వేగంగా ఎదుగుతోంది.బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ “దేశం ముందు – పార్టీ తర్వాత – వ్యక్తి చివర” అనే సిద్ధాంతంతో పని చేస్తోంది. ఇది మనందరికీ ఒక ప్రేరణ అని ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మనం ఒక సంకల్పం చేద్దాం దేశ అభివృద్ధికి మన వంతు సహకారం అందిద్దాం. సమాజ సేవలో ముందుండి, భారత దేశాన్ని మరింత శక్తివంతంగా మార్చుదాం చివరిగా... బీజేపీ పార్టీ మరింత బలపడాలని, భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానానికి చేరాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట బిజెపి సీనియర్ కార్యకర్తలు తంగళ్ళపల్లి శ్రీధర్, కారు పోతుల యాదగిరి, మంతెన రాజయ్య రూప్ సింగ్, బండి సమ్మయ్య, తంగళ్ళపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి నివారణకు సర్పంచి కృషి



- **ఐదవ వార్డులో బోరు ఏర్పాటు**

డీ డీ 9 వార్త ములుగు : ములుగు జిల్లా వెంకటాపురం మండలం వెలుతుర్ల పల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు త్రాగునీటినీ అందించేందుకు సర్పంచ్ బొజ్జ శారద జగన్మోహన్రావు సోమవారం బోరు వేయించి బోరు మోటర్ ఏర్పాటు చేశారు. గ్రామస్తుల కోసం బోరు, మోటర్ ఏర్పాటుచేసిన సర్పంచికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల్లో ఉండే నాయకుడు ఎమ్మెల్సీ నవీన్ అన్న

- **కేశంపేటలో ఘనంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు**
- **ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు, పండ్లు పంపిణీ చేసిన**
- **కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెపిన కేశంపేట్ మండల సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు**

**కొత్తూరు 6 ఏప్రిల్ డిడి 9 వార్త ప్రతినిధి**



నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు ఎమ్మెల్సీ నవీన్ అన్న పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేసి కేశంపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవీన్ అన్న నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడుగా పేరు సంపాదించుకున్నాడని అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడని,నవీన్ అన్న బిఆర్ఎస్ అభివృద్ధికి మరియు నాయకుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాడని వారు అన్నారు.ఈ వేడుకలలో లింగంధన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, తూర్పుగడ్డ సర్పంచ్ తౌర్య నాయక్, భైరాఖాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్, మాజీ సర్పంచ్ లు తలసాని వెంకట్ రెడ్డి, యారం శేఖర్ రెడ్డి,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్,ప్రభాకర్ రెడ్డి,రాములు, కృష్ణయ్య,పాపిరెడ్డి గూడ డిప్యూటీ సర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి,లెమామిడి డిప్యూటీ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి,కొత్తపేట డిప్యూటీ సర్పంచ్ దర్శన్,ఇప్పల పల్లి సురమోని పద్మ సహదేవ్,మాజీ ఉపసర్పంచ్ దశరథం మాజీ ఎంపీటీసీలు యాదయ్య, రాంచందర్ నాయక్, BRS నాయకులూ జగన్ రెడ్డి,రామ్ రెడ్డి, పల్లాటి కృష్ణయ్య,నాగరాజు నరేందర్.జి, అబ్బి శ్రీను, మ్యాదరి ప్రవీణ్,చిన్న నాయక్,సురమోని శంకర్,చాకలి హన్మయ్య,పల్లాటి శీనయ్య,తాండ్ర క్రిష్ణ రెడ్డి,గూడా శేఖరయ్య, అల్వాల రాజు, నాగుల్ కృష్ణ, అబ్బి రవి,మ్యాదారి కుమార్, గొల్ల ఆంజనేయులు యాదవ్, లెంకపోతుల మనిగౌడ్, అబ్బి వీరేష్, శ్రీకాంత్,జర్పుల సురేష్,బేరి నవీన్, బేరి యాదయ్య, గడ్డమీది శ్రీనివాస్, అబ్బి యాదయ్య, కొత్తపేట లక్సయ్య,కృష్ణకేశంపేట మురళి,తలసాని ప్రవీణ్ రెడ్డి,BRS నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ..

- **బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్**
- **బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడాపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**

**కొత్తూర్ ఏప్రిల్ 06 ( డిడి 9 వార్త ప్రతినిధి )**

బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కొత్తూరు పట్టణంలోని బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు అమడాపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండాను బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా కోశాధికారి అమడాపురం నరసింహ గౌడ్ ఎగురవేసి స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు దేశంలోనే బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. దేశంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ రాజకీయ పార్టీ తీసుకోని విధంగా నిర్ణయాలు తీసుకుని చరిత్రనే తిరగరాసిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కూటమికి 400 పైచిలుకు స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి, బిజెపి మున్సిపాలిటీ సీనియర్ నాయకులు పిట్టల శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్, నాగ ని సురేందర్,ఉపాధ్యక్షులు ఏనుగు విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరి, కుమార్ నాయక్,పాండు నాయక్, ప్రశాంత్,శివ w పాల్గొన్నారు.



# హిందూ సమ్మేళనం లో హోమ పూజ నిమిత్తం నవధాన్యాల తయారీ



**డీ డీ 9 వార్త, ములుగు :**

ఏప్రిల్ 18 రోజున ములుగులో భారీ స్థాయిలో నిర్వహించబోయే విరాట్ హిందూ సమ్మేళనం నకుగాను ములుగు శ్రీ క్షేత్రం ఆలయం నందు నవధాన్యముల ప్యాకెట్ల తయారీని నేడు ప్రారంభించడం జరిగింది. ఈ నవధాన్యము పొట్లములను 10,000 వరకు తయారుచేసి ప్రతి గడపకు మహిళల చే పంపిణీ చేయబడుతుంది. ఈ నవధాన్యములను ఏప్రిల్ 18న నిర్వహించబోయే హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ కమలనంద భారతి స్వామి వారిచే నిర్వహించబోయే హోమం పూజలో వీటిని వినియోగిస్తారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సభ అధ్యక్షులు గంద్రకోట కుమార్, దిడ్డి రాజ్ కుమార్, నవధాన్యాల తయారీలో పాల్గొన్న సోదరీమణులు ఎలుక తుర్తి విజయ, నవ్య, శంకేసి పల్లవి, జెల్ల అనిత, రజిత, పొడాల వనమాల, ఆకుల స్వరూప, భూషవేనా రజిత, ఇమ్మడి మమత, నగరవేన కొమురక్క, నంద్రే చైత్ర శ్రీ. గంధం సులోచన, శ్రీరాముల రజిత,అగ్గిమెట్ల సుమతి,కుడుముల కవిత,తనుగుల వినోద, పొడాల వెన్నెల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# మండలగూడెం ఆటో స్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభం

**జనగామ ఏప్రిల్ 6(డిడి 9వార్త ) బ్యూరో**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రఘునాథపల్లి మండలం మండలగూడెం గ్రామంలోని ఆటో స్టాండ్ సమీపంలో, పాల కేంద్రం వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికులు, స్థానిక ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డ్యాగల రాజశేఖర్ ముఖ్య పాత్ర పోషించారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, కారోబార్ శంకర్, వార్డు సభ్యుడు ముప్పిడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను గ్రామపంచాయతీ కొనసాగిస్తుందని తెలిపారు.

# ఘనంగా పుట్ట నారాయణ 48వ వర్ధంతి ఘన నివాళులు

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 7:**

- **అమరుడు పుట్ట నారాయణ 48వ వర్ధంతిని గోదావరిఖని మార్కండేయ కాలనీ**
- **స్నేహ సాహితీ గ్రంథాలయంలో హాలో ఆదివారం రాత్రి అమరుని వర్ధంతి సభ నిర్వహించారు.. పోలీసు కాల్పుల్లో మృతి చెందిన అమరుడు పుట్ట నారాయణ 48వ వర్ధంతిని**
- **స్నేహ సాహితీ గ్రంథాలయంలో నిర్వహించారు..**



పుట్ట నారాయణ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు అమరహే పుట్ట నారాయణ అంటూ నినాదించారు. వివరాల్లోకి వెళ్తే గోదావరిఖనికి సమీపంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన రైతు కుటుంబీకుడు సింగరేణి ఉద్యోగస్తుడు రామగుండం డివిజన్ 6 ఇంక్లైన్ లో కోల్ పిల్లర్ గా పనిచేస్తుండేవాడు.541978 నా మొదటి షిఫ్ట్ ముగించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తా సింగరేణి సూపర్ బజార్ న్యూ అశోక్ టాకీస్ సమీపమునకు వచ్చినాడు అప్పటికే ప్రజలు బంధు నిర్వహిస్తున్నారు ఆ బందును నివారించడానికి... పోలీసులు లాఠీలతో ప్రజలను కొడుతున్నారు అక్కడ అంత ఘర్షణ వాతావరణం ఒక్కసారిగా పోలీసులు తుపాకులు ఎక్కుపెట్టి ప్రజలపై కాల్పులు జరిపినారు ఆ కాల్పుల్లో గని కార్మికుడు పుట్ట నారాయణ అమరుడయ్యాడు. అంతకు ముందు జరిగిన సంఘటన మార్చి 29 1978 నా అర్ధరాత్రి హైదరాబాదులో రమీజాబీ జంటను ఖాకీలు దౌర్జన్యంగా హైదరాబాదులోని నల్ల గుంట పోలీస్ స్టేషన్ కు తీసుకపోయి ఆమెను బలాత్కారం చేసి అతనిని కొట్టి చంపినారు ఆ సంఘటన రాష్ట్రమంతట నిరసనలు బందులకు దారితీసింది అందులో భాగంగా గోదావరిఖనిలో బందు నిర్వహించినారు..ఆ సంఘటనలో సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ అమరుడయ్యాడు అమరత్వాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా వర్ధంతి సంస్కరణ సభ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు వివిధ వర్గాల వారు నిర్వహిస్తారు. ఈ సంఘటనకు ఆనాటి ప్రభుత్వం వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగము నష్టపరిహా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చింది కానీ నేటికీ అది నెరవేరు లేదు..ఈ వర్ధంతి సభకు విచ్చేసిన వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. అమరుడు పుట్ట నారాయణ కుటుంబం ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఆచరణకు నోచుకోకపోవడం విచారకరమని మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కూడా సమస్య పరిష్కారం చేయకపోవడం నాయకుల ప్రభుత్వాల వైఫల్యం అని నాటి అధికార కాంగ్రెస్ పార్టీ నేటి అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఆ కుటుంబాలను ఆదుకోవలసి బాధ్యత కుటుంబంలోని ఒకరికి ఉద్యోగము నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు... అదేవిధంగా మందమరి ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడు మల్యాల చంద్రారెడ్డిని నస్పూర్ పోలీసులు రాత్రి ఇంట్లో నుంచి తీసుకెళ్లి నక్సలైట్ వన్ టూ కొట్టి చంపినారు ఈ సంఘటన సుమారు 30 ఏళ్ల క్రితం ఇప్పటికి ఆ కుటుంబంలో ఉద్యోగం ఇవ్వలేదు.. అదే ప్రాంతానికి చెందిన జోగు మధుకర్ అడివిలోకి కట్టలేక పోతే నక్సలైట్ అని కాల్చి చంపినారు ఈ సంఘటన సుమారు 24 సంవత్సరాల క్రితం జరిగింది. మంథని ప్రాంతానికి చెందిన బిరుదు సమ్మయ్యను 2005 సంవత్సరంలో మధ్యాహ్నం ఇంట్లో నుంచి పట్టుకపోయి గాడిదల గండి ప్రాంతంలో నక్సలైట్ అని కాల్చి చంపినారు... ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంఘటనలు ప్రభుత్వము పోలీసు వ్యవస్థ ఈ విధంగా ప్రజలను పొట్టన పెట్టుకుంటూ కాల్చి చంపుకుంటూ రక్తం తాగుతున్న నరరూప రాక్షసులుగా ఈ రాజ్యం పరిపాలిస్తున్నది ఇలాంటి కుటుంబాలను ఆదుకునే ఆదుకునే నాయకులే కరువైనారు అంటే ఇది ప్రజాస్వామ్యమే అంటామా ?.. ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని అన్నారు. ఆదివారం ఉదయం అమరుడు పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "ఖని"ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ వర్ధంతి సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెమొంట్స్ శాలువలతో వారిని సత్కరించారు. అమరుడు పుట్ట నారాయణ సోదరుడు పుట్ట రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్ధంతి సభలో పాల్గొన్నవారు. స్నేహ సాహితీ వ్యవస్థాపకులు ఏలేశ్వరం వెంకటేశం. రాష్ట్ర పౌర హక్కుల సంఘం సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి. జెవి రాజు. ఎక్స్ ఎస్ ఐ పోశయ్య, దుర్గం ప్రమీలనాగేష్, మాజీ సర్పంచ్ గోశిక చంద్రయ్య. ఎం సురేష్. శంకర్. పాల్గొన్నారు.

# వందలాది ప్రేక్షకుల మధ్య ముగిసిన డాక్టర్ అంబేద్కర్ కళారూపం నాటక ప్రదర్శన

**డిడి9వార్త / రామగుండం ఏప్రిల్ 7:**



సామాజిక సమతా వేదిక రామగుండము ఆధ్వర్యంలో డాక్టర్ అంబెద్కర్ జీవితం పై ప్రదర్శించబడిన కళారూపం వందలాది వీక్షణాల మధ్య విజయవంతం గా ముగిసింది.

బాబా సాహెబ్ పుట్టుక నుండి అయన రాజ్యాంగ రచన అనంతరం అయన ఆవేదన వరకు, మరియు అయన ఆవేదన నుండి సబ్బండ వర్గాలు చేదించాల్సిన లక్ష్యం వరకు కళ్లకు కట్టినట్టు సాక్షాత్తు డాక్టర్ అంబెద్కర్ మనముందుకు వచ్చినట్టు లేదా పాత్ర దారుణ్ణి స్వయంగా బాబా సాహెబ్ ఆవహించి మనకు చెప్పినట్టు భావోద్వాగానికి గురవడం జరిగింది. బాబాసాహెబ్ అవమానాలు మొదలు తల్లి రమాబాయి కష్టాన్ని చూసి కళ్ళు చెమర్చని మనిషి లేదు. ముఖ్యంగా తన కుమారుడు గంగాధర్ మరణం.. తల్లి రమాబాయి చిరిగిన జాకెట్ కనపడకుండా బ్లాంకెట్ కప్పుకున్న సన్నివేశం ప్రతి ఒక్కరికి కన్నీళ్లు తెప్పించడం జరిగింది..కర్తవ్యాన్ని బోదిస్తూనే అంబేద్కర్ ను కొందరి వాడుగా కాకుండా అందరి వాడు ఎలా అయ్యాడో మనకు ఈ కళారూపం ద్వారా తెలియ జెప్పడం జరిగింది.అలాగే సబ్బండ వర్గాల అభ్యున్నతికి ఆయన పడిన కష్టాన్ని, దేశ హితం కోసం ఆయన తపనను తెలియ చెప్పాలనే ఉద్దేశంతో ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి గోదావరిఖని చౌరస్తాలో సామాజిక సమతా వేదిక నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుమ్మడి కుమారస్వామి, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, కవ్వంపల్లి స్వామి పులిమోహన్, జేవి రాజు పర్లపెల్లి రవి, పెంట రాజేష్, చింతకింది సంపత్, కొలుగూరి సాయి కుమార్, కాసిపేట శివాజీ, నిట్టూరి రాజు, చ్ రుశేంద్రం,కిరణ్ జీ, పర్లపల్లి అభి, కళ్యాణ్, రవితేజ, శ్రీకాంత్, పవన్, తదితరులు పాల్గొన్నారు.




# సీపీఐ పోరాట నిధి సేకరణకు విశేష స్పందన

**జనగామ ఏప్రిల్ 6(డిడి 9 వార్త )**
**బ్యూరో**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ పార్టీ రఘునాథపల్లి మండల కమిటీ కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి పోరాట నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. పోరాట నిధికి విరాళాలు అందించిన దాతలకు మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు పార్టీ కార్యక్రమాలకు మంచి ఆదరణ చూపుతున్నారని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ముప్పిడి ఎల్లయ్య, తుది రేణుబాబు, లక్ష్మినర్సు, గుండ్ల మురళి, గొంగళ్ల వెంకటయ్య, శ్రీమాను తదితరులు పాల్గొన్నారు. తెలిపారు.

# ప్రజలు ఆహార భద్రతలో రాజీ పడొద్దు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

**డి డి 9 వార్త ములుగు టౌన్**




ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే పై జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆహార భద్రత విషయంలో రాజీ పడకూడదని నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని పేర్కొన్నారు ఆహార ముడి పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా గడువు తేదీ ప్యాకింగ్ తయారీ తేదీ క్షుణ్ణంగా పరిశీలించాలని గడువు తీరిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని సూచించారు పాఠశాలలో వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజనం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని వంట చేసే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ స్వీట్ హౌస్ నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని వాటిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ వేణుగోపాలరావు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్ డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి ఫుడ్ సేఫ్టీ జోనల్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి జనార్ధన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్జీఎస్ నిధులతో గ్రామాభివృద్ధికి శ్రీకారం

**జనగామ ఏప్రిల్ 6(డిడి 9వార్త )**
**బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కడియం శ్రీహరి ఆధ్వర్యంలో, గుడి వంశీధర్ రెడ్డి ఆశీస్సులతో నెల్లుట్ల గ్రామంలో రూ.16 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఎన్ఆర్జీఎస్ నిధులతో చేపట్టనున్న ఈ పనులను గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డ్ సభ్యులు వేల్పుల శోభారాణి, గౌరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, గౌరిగే సాయిలు పాల్గొన్నారు. అదేవిధంగా విలేజ్ డెవలప్మెంట్ చైర్మన్ బత్తిని అశోక్ కుమార్ గౌడ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ గుర్రం బాలరాజ్ గౌడ్, డిజిటల్ యాక్సిస్ కమిటీ చైర్మన్ కుర్రేముల రమేష్, వీధి దీపాల కమిటీ చైర్మన్ శివరాత్రి ఎల్లయ్య, బూత్ అధ్యక్షులు మారబోయిన ఉప్పలయ్య, నర్సింగ రమేష్‌తో పాటు నాయకులు దూసరి గణపతి గౌడ్, కొయ్యడ రామచంద్రం, చిట్ల తిరుమల రెడ్డి, గౌరిగే మధు, జిగురు ఉపేందర్, ఎడ్ల జన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్థలం సాధన కోసం అందరూ సిద్ధం కావాలి



- నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు జంపాల రవీందర్

డి డి 9 వార్త ములుగు టౌన్

ములుగు జిల్లా కేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు వేల్పు కొండ శరబందం అధ్యక్షతన స్థానిక బిసి కార్యాలయంలో జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం మరియు నూతన స్థలం కోసం మంత్రిగారిని కలువడం జరిగినది మంత్రి సానుకూలంగా స్పందించినారు అంతే కానీ ఇప్పటివరకు ఉన్న స్థలాన్ని వద్దని ఎక్కడా చెప్పలేదు అలాగే స్థలాన్ని వదులుకునే ప్రసక్తే లేదని అన్నారు ఇదంతా అర్థం చేసుకోకుండా సంఘీయులను తప్పుతోవ పట్టిస్తూ అభంధ్రతా భావానికి గురిచేసే విధంగా సంఘం గ్రూపులో సమాచారం ఇస్తున్న వ్యక్తుల పట్ల సంఘీయులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు అలాగే సంఘం అయికమత్యంగా ఉండాలని మాత్రమే కోరుకుంటున్నాము అందుకే అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు సమస్యలు చాలా ఉన్నవి వాటి పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యం అన్నారు సంకుచిత మనస్తత్వాలు మార్చుకోవాలని హితవు పలికారు ఈ సమావేశంలో పాల్గొన్న వారు వేల్పుకొండ శరబందం ముత్యాల రాజు, చెన్న సాంబయ్య వేల్పుకొండ సతీష్ తంగళ్ళపెల్లి నరేందర్ మొగిలిచెర్ల రమేష్ మురహరి రామకృష్ణ జంపాల శ్రీనివాస్

# తొర్రూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం





- రైతులకు వ్యవసాయ యంత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 06 (డిడి 9 వార్త)

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ప్యాక్స్ (PACS) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్నకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించుకోవాలని సూచించారు అనంతరం అదే ప్రాంగణంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయ యంత్రాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. వ్యవసాయాన్ని ఆధునీకీకరించేందుకు యంత్రాల వినియోగం అవసరమని దీని వల్ల ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యంత్రాలను సమిష్టిగా వినియోగించి సంరక్షించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ప్యాక్స్ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు





# గిరివాణి ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



- గిరివాణి గిరిజన దర్బార్) కార్యక్రమానికి 60
- ప్రజావాణి కార్యక్రమానికి 32
- జిల్లా కలెక్టర్ ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టీఎస్

డి డి 9 వార్త ములుగు టౌన్

ములుగు జిల్లా ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానం గా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 60 ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, డి డి జనార్ధన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటిడిఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎంపి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో కళ్యాణలక్ష్మి–షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- పాలకుర్తి ఏప్రిల్ 06 (డిడి 9 వార్త)

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద చెక్కులను స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా మొత్తం 135 మంది లబ్దిదారులకు కలిపి రూ.1,35,15,666 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే వివాహ ఖర్చు భారాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్దిదారులు తమ కుటుంబాలను సంతోషంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు





# యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

- కాఫెడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహణ

ఏప్రిల్ 06 డిడి9 వార్త వెంకటాపురం.

కాఫెడ్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఘనంగా ప్రారంభించారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కాఫెడ్ ఎన్జీవో సంస్థ కంప్యూటర్ ట్రైనింగ్,స్పోకెన్ ఇంగ్లీష్,కమ్యూనికేషన్



స్కిల్స్ నైపుణ్యాలను పెంపొందించి యువత బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయనున్నాయని అన్నారు.ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత టైలరింగ్ శిక్షణలో భాగంగా 4వ బ్యాచ్ ఏప్రిల్ 10వ తేదీ నుండి ప్రారంభం కానుందని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా ఈ టైలరింగ్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం,ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యం,కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని,ఈ శిక్షణలు యువతకు ఉద్యోగ అవకాశాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో మార్పుకు దారి తీస్తాయని అభిప్రాయపడ్డారు. యువత అధిక సంఖ్యలో హాజరై ఉచితంగా అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ ఎన్నారెడ్డి,కాఫెడ్ డైరెక్టర్ లుర్దు రాజు,బ్రదర్ బాబు,కోఆర్డినేటర్ హనుమంతు,టైలరింగ్ ట్రైనర్ సుజాత,కంప్యూటర్ ట్రైనర్ కృష్ణ,పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యారు.

# అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..





- **రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిగిలిన ఇందిరమ్మ ఇళ్ళను రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందించే లక్ష్యం.**
- **గృహప్రవేశాలు వారి ఇళ్లల్లో విందు భోజనాలు..**

**అశ్వరావుపేట:ఏప్రిల్06 (డి డి 9వార్త)**

అన్నపురెడ్డిపల్లి మండలంలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా తొట్టిపంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం గ్రామ పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు అదేవిధంగా గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన రహదారులను ప్రారంభించారు అనంతరం ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లలో గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని వారి ఇంట్లో విందుని ఆరగించారు వారి యోగక్షేమాలు కనుక్కొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు సొంతింటికల నెరవేర్చటం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని అర్హతగల ప్రతి కుటుంబానికి రాబోయే మూడు సంవత్సరాలలో మిగిలిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేసినారు.





# శభాష్ రమేష్

- **పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి ఇచ్చిన వైనం**

**ఏప్రిల్ 6 డి డి 9 వార్త దుమ్ముగూడెం**

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కోనసీమ జిల్లా ద్రాక్షారామం గ్రామానికి చెందిన భక్తుడు పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామివారిని వారం క్రితం దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మొబైల్ ని పోగొట్టుకోవడం జరిగింది. ఈ మొబైల్ పర్ణశాల గ్రామానికి చెందిన మిషన్ భగీరథ కార్మికుడు ఒళ్ళు రమేష్ కి ఆలయ ఆవరణలో దొరకడం జరిగింది. ఈ విషయం పోగొట్టుకున్న భక్తుడికి ఫోన్లో సమాచారం ఇవ్వగా అతను వచ్చి సోమవారం నాడు పర్ణశాల సర్పంచ్ వాగే ఖాదర్ బాబు చేతుల మీదుగా మొబైల్ ని పోగొట్టుకున్న భక్తుడికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాగే ఖాదర్ బాబు తో పాటు ఒళ్ళు రమేష్ పంచాయతీ గుమస్తా వెంకన్న గోసంగి కిరణ్ సుంకరి రమేష్ పా



# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం : వాజేడు



**వాజేడు, ఏప్రిల్ 6 (డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు పెద్ది జగపతి బాబు మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ రూపుదిద్దుకోవడం గర్వకారణమని తెలిపారు. కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేస్తే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కందుల రామ్ కిషోర్, సీనియర్ నాయకులు సాగి సీతారామరాజు, సంద్ర సోమరాజు, యాలం సుబ్బయ్య, ఎడ్జర్లపల్లి సర్పంచ్ అట్టం మమత తదితరులు పాల్గొన్నారు.

# వెంకటపూర్ లో 55 లక్షల రూపాయలతో సైడ్ డ్రైనేజ్

- **పనులు ప్రారంభించిన సర్పంచ్ సుగుణ స్వామి**

**డీ డీ 9 వార్త, ములుగు :**



వెంకటాపూర్ మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలమేరకు 55 లక్షలతో సిసి సైడ్ డ్రైనేజ్ పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించినారు. సందర్భంగా సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ వర్షాకాలంలో సైడ్ డ్రైనేజ్ లేక వర్షపు నీరు ఇంట్లోకి వస్తున్నాయని మంత్రి గారికి తెలియ పరచడంతో వెంటనే స్పందించి మంజూరు చేసిన పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క కి ఊరి ప్రజలతరుపున సర్పంచ్ ధన్యవాదాలు తెలియజేశారు.వెను వెంటనే సైడ్ కాలువలు పూర్తి చేసి గ్రామానికి ఇంక కావలిసిన సదుపాయాలు కల్పిస్తానని సర్పంచ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామప్ప చైర్మన్ ఐలయ్య,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కోటి ఉప సర్పంచ్ రాజు గ్రామకమిటీ అధ్యక్షుడు శ్రీను,జంగిలి రవి,వార్డ్ మెంబర్ నల్ల కోటి ,బొంతల సుజాత,అన్నబోయిన లావణ్య శ్రవణ్ ,ప్రమోద్ యూత్ నాయకులు జాకీర్ చికుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ ఆవిష్కరణ వేడుకలు..



**ఏప్రిల్ 06 డిడి9 వార్త వెంకటాపురం.**

బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసి మిఠాయిలు పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు, ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్ మాట్లాడుతూ.. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బిజెపి ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం అని ఆయన అన్నారు. దేశంలోనే బిజెపి అతిపెద్ద జాతీయ పార్టీగా రూపుదిద్దుకోవడం ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు. సమిష్టి కృషితో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ జిల్లా నాయకులు రఘురాం, మండల నాయకులు లక్ష్మీపతి, విజయ్, సతీష్, బోల్లె సునీల్, చంటి, రాజు, నారాయణ, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్..

- **నూతన స్టేషన్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశం.**

**మణుగూరు. ఏప్రిల్ 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో గల పోలీస్ స్టేషన్ ను సోమవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా.. నిర్మాణంలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సిఐ నాగబాబు లు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై జిల్లా అధికారులకు వినతి

- **సురవీడు గ్రామపంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్**

**ఏప్రిల్ 06 డిడి 9 వార్త వెంకటాపురం.**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూరవీడు గ్రామపంచాయతీ సర్పంచ్ ఇర్ప మురళి,ఉపసర్పంచ్ కొర్స మురళీకృష్ణ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలపై సోమవారం జిల్లా అధికారులకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..సురవీడులో నూతన హెల్త్ సబ్ సెంటర్,సురవీడు కాలనీలో నూతన అంగన్వాడీ భవనం,కే కొండాపురంలో నూతన పాఠశాల భవనాలను మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు. పంచాయితీ పరిధి గ్రామాలలో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని కోరారు.

## కార్మికుల్లో భద్రతపై అవగాహన



- **సీపీఆర్, ఫ్రాక్చర్ చికిత్సపై ప్రదర్శనలు – అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణపై శిక్షణ**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 06 (డిడి9 వార్త):**

ఎస్ సి సి ఎల్ ఆధ్వర్యంలో జీడీకే 1, 3 ఇంక్లైన్ గనిలో ఇంటర్ ఏరియా స్థాయి ప్రథమ చికిత్స పోటీలు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీఎం సేఫ్టీ కార్పొరేట్ ఆదేశాల మేరకు, జీఎం ఆర్జీI ఏరియా డి. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రథమ చికిత్సలో ముఖ్యమైన అంశాలైన సీపీఆర్, ఫ్రాక్చర్ అయినప్పుడు చికిత్స, గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడం, అలాగే అంబులెన్స్ ద్వారా సకాలంలో ఆసుపత్రికి తరలించే విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కార్మికుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, గనిలో పని చేసే ప్రతి కార్మికుడికి ప్రథమ చికిత్సపై కనీస అవగాహన కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందేలోపు ప్రాణాపాయం నుంచి తోటి కార్మికుడిని ఎలా కాపాడాలో తెలియజేయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో గని కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించే దిశగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రథమ చికిత్స తనిఖీ బృందం సభ్యులు ఎస్. సాయి ప్రసాద్ (ఏరియా సేఫ్టీ ఆఫీసర్, కన్వీనర్), డాక్టర్ కె. ఉదయ్ కుమార్ (మెడికల్ ఆఫీసర్, కోకన్వీనర్), జి. మధుబాబు (హెడ్ ఓవర్‌మన్) పాల్గొన్నారు. అలాగే ఏజెంట్ ఎల్. రమేష్, గని మేనేజర్ సుధీర్ జక్కుల్‌వార్, రక్షణ అధికారి ఎన్. శ్రీను, పిట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్‌తో పాటు గని ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఐఎన్టీయూసీ నేత జనక్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్

- **కార్మిక హక్కుల పరిరక్షణలో సేవలకు అరుదైన గుర్తింపు – బండ కిరణ్ రెడ్డి సన్మానం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 06 (డిడి9 వార్త):**




ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో మరియు ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అరుదైన గౌరవం లభించింది. శనివారం న్యూఢిల్లీలో జరిగిన ఘన కార్యక్రమంలో కేంద్రమంత్రి చేతుల మీదుగా ఈ గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. జిహెచ్‌ఆర్డి ఇండియా వెబ్బిక్ యూనివర్సిటీ మరియు ఏఐయు యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేశాల ప్రతినిధులు హాజరై జనక్ ప్రసాద్ చేస్తున్న కార్మిక ఉద్యమ పోరాటాన్ని ప్రశంసించారు. ఆయన నాయకత్వంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అభినందించారు. ఈ సందర్భంగా బండ కిరణ్ రెడ్డి జనక్ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జనక్ ప్రసాద్‌కు లభించిన ఈ గౌరవం తెలంగాణకు గర్వకారణమని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు మబ్బు శంకర్, టైసన్ శ్రీనివాస్, వడ్డేపల్లి దాస్, గుండేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు..!



- **ముఖ్య అతిథిగా కందుల సంధ్యారాణి హాజరు – అక్బర్ నగర్, అంబేద్కర్ నగర్‌లో ఉత్సాహభరితంగా వేడుకలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 06 (డిడి9 వార్త):**

బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గంలోని అక్బర్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాలను స్థానిక నాయకులు చిలువేరు కుమార్, పరకాల మురళీ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..., బీజేపీ దేశ సేవకు అంకితభావంతో పనిచేస్తోందని, ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. దేశభక్తి, అభివృద్ధి, సేవ అనే ప్రధాన సూత్రాలతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. 1980లో స్థాపించబడిన ఈ పార్టీ నేటి రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదిగి, దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజల మన్ననలు పొందిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” అనే నినాదంతో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని వివరించారు. పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజలకు చేరుకుని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలువేరు కుమార్, పరకాల మురళీ, శ్రీకాంత్, పోతరవేణ అశోక్, దాసరి కుమార్, ప్రసాద్, శ్రీనివాస్, బట్టల అశోక్, సాయి, సాగర్ ముత్తు, ప్రవీణ్, శివ, బండి రాములు, చంద్రయ్య, పృథ్వీరాజ్, నల్ల మధుకర్, రమేష్, రాజ్

# శ్రీ కోదండ రామాలయంలో హనుమాన్ దీక్ష స్వాములకు 41 రోజుల అన్నప్రసాద వితరణ

- **భక్తుల సేవలో కోదండ రామాలయం నిర్వాహకులు – భారీగా పాల్గొనాలని ఆహ్వానం**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 06 (డిడి9 వార్త):**





గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయం ఆధ్వర్యంలో, రామమందిర్ ప్రాంగణంలో హనుమాన్ దీక్ష స్వాములకు ప్రత్యేకంగా 41 రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగుతుండగా, హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములకు ప్రతి రోజు నియమితంగా అన్నప్రసాదం అందిస్తున్నారు. దీక్షలో భాగంగా భక్తులు నియమాలు పాటిస్తూ ఉపవాసం, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో, ఈ అన్నప్రసాద వితరణ వారికి ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ..., ఈ కార్యక్రమాన్ని 41 రోజుల పాటు నిరంతరంగా నిర్వహించడం ద్వారా భక్తులకు సేవ చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భక్తుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ముందున్న రోజుల్లో కూడా మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. హనుమాన్ దీక్ష స్వాములు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ప్రతిరోజూ భక్తులు ఆలయానికి విచ్చేసి శ్రీరాముని, హనుమంతుడిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, సేవా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అన్నప్రసాద వితరణను సక్రమంగా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకోదండ రాముడి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# రోడ్లపై ఇసుక, కంకర కుప్పలు వేస్తే జరిమానా

- మేయర్ మహంకాళి స్వామి హెచ్చరిక
- కాకతీయ నగర్‌లో మురుగు కాలువ పూడిక తొలగింపు
- విద్యుత్ స్తంభాల తరలింపుపై అధికారులకు సూచనలు

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 06 (డిడి9 వార్త):**





రాకపోకలకు ఆటంకం కలిగేలా రోడ్లపై ఇసుక, కంకర కుప్పలు వేస్తే వాటిని తొలగించిన ఛార్జీలతో పాటు జరిమానా విధిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి హెచ్చరించారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజుతో కలిసి సోమవారం 52వ డివిజన్ కాకతీయ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణం కోసం తెప్పించిన ఇసుక, కంకర కుప్పలు రోడ్లపై రోజులు తరబడి ఉండడంతో వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. పర్యటనలో భాగంగా ఒక ఇంటి ముందు రోడ్డుపై ఉన్న ఇసుక కుప్పను గమనించి వెంటనే తొలగించాలని యజమానికి హెచ్చరికలు జారీ చేశారు. అలాగే దుకాణ యజమానులు తమ సామగ్రిని రోడ్లపై కాకుండా తమ ఆవరణలో ఉంచుకోవాలని సూచించారు. ఐతే సందర్భంగా జేసీబీ, బ్లేడ్ ట్రాక్టర్, బాబ్‌కాట్, 15 మంది డ్రైన్ క్లీనర్ల సహాయంతో కాకతీయ నగర్‌లోని పెద్ద మురుగు కాలువలో సుమారు ఒక కిలోమీటర్ మేర పూడిక తొలగించారు. కాలువ పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. గత కొన్ని ఏళ్లుగా దుర్వాసన, పాముల బెడదతో ఇబ్బంది పడుతున్నామని, ఇప్పుడు కాలువ శుభ్రపరిచిన తర్వాత సమస్య తొలగిపోయిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కాలువలో మళ్లీ పూడిక చేరకుండా చెత్త వేయకుండా సహకరించాలని మేయర్ కాలనీవాసులను కోరారు. శిథిలమైన కాలువను పునర్నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించాలని కూడా సూచించారు. రామగుండం నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే, నగర పాలక సంస్థ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఏఈ జమీల్, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, జవాన్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు కట్టకు 4 రూపాయలు ఇవ్వాలి..




- 2020 నుండి పెండింగ్ తునికాకు బోనస్ అటవీశాఖ చెల్లించాలి...
- సి.పి.ఎం. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు: బండారు రవికుమార్

**గోవిందరావు పేట, ఏప్రిల్ 6 (డిడి 9 వార్త)**

తునికి ఆకు కూలీలకు ఒక కట్టకు 4 రూపాయలు పెంచి ఇవ్వాలని, 2020 నుండి పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని సి.పి.ఎం.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. పసర పార్టీ కార్యాలయంలో సి పి ఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం తుమ్మల వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రవి కుమార్ హాజరు అయి మాట్లాడుతూ తునికి ఆకు సేకరణ ములుగు జిల్లాలో గిరిజనులు గిరిజనేతరులు అత్యధికంగా చేస్తారని ప్రతి కుటుంబానికి ఒక పంటగా భావిస్తారని పేర్కొన్నారు ప్రభుత్వం 50 ఆకుల కట్టకు మూడు రూపాయల 70 పైసలు మాత్రమే ఇస్తామని ప్రకటించింది పెరుగుతున్న ధరలకు అనుగు డిమాండ్ చేశారు అంతే కాకుండా ఇప్పటికే కాంట్రాక్టర్లు అడవిలో ప్రూనిం గ్ కార్యక్రమం చేపట్టాలని పెంచాలని ఉల్లా పల్లా కు అదేవిధంగా లోడింగ్ కు గతం కంటే 25% అధికంగా ఇవ్వాలని పేర్కొన్నారు తునికాకు బోనస్ గతంలో 2016 నుండి 2021 వరకు 200 కోట్ల రూపాయలు విడుదల చేస్తే ఆ డబ్బులు తుని కాకు కూలీలకు అందలేదని 2021 నుండి 2025 వరకు తునికాకు బోనస్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కార్మికోద్యమ నేత బీటీ రణదీవే స్ఫూర్తితో లేబర్ కోడ్ లను తిప్పికొట్టాలి

- సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

**గోవిందరావు పేట, ఏప్రిల్ 6 (డి డి 9 వార్త )**



కార్మికోద్యమ నాయకులు కామ్రేడ్ బీటీ రణదీవే స్ఫూర్తి తో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాటాలు ఉధృతం చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక కార్యాలయం లో సీ ఐ టి యు వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బి టి రణదివే 32 వ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ అగ్రజులు కామ్రేడ్ బి.టి రణదివె (బాలచంద్ర త్రయంబక రణదివె) 1904 డిసెంబర్ 19న మహారాష్ట్ర లోని బొంబాయి లో జన్మించిన బి.టి రణదివె బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పాల్గొన్నారు. బ్రిటిష్ కాలంలోనే బొంబాయిలో కార్మిక సంఘాలు స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలియజేశారు. కార్మికుల ప్రయోజనాలే తప్ప సొంత జీవితం పట్ల ఆసక్తి లేని నిస్వార్థ నేత బి.టి.ఆర్. తన తండ్రి అంత్యక్రియలకు కూడా వెళ్లకుండా కార్మిక పోరాటంలో ఉన్న తీరు కార్మిక వర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమని కార్మిక వర్గానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. నేడు బిటిఆర్ మన మధ్య లేకపోయినా ఆయన వదిలి వెళ్ళిన ఆశయాలు ఇంకా అలానే ఉన్నాయి. ఆనాడు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులు నేటి పాలకుల విధానాల వల్ల కాలరాయబడుతున్నాయి. ప్రజలపై మరిన్ని భారాలు పెరుగుతున్నాయి. ఒకపక్క కార్పొరేట్ల ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా పోగుబడుతుంటే, మరోపక్క ఆకలి, పేదరికం, ఆకలి చావులు, రైతాంగ ఆత్మహత్యలు, నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య కార్మికోద్యమాన్ని నిర్మించడమే బిటిఆర్‌కి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు... ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే రఘుపతి, తుమ్మల వెంకటరెడ్డి, సోమ మల్లారెడ్డి, ఎండి దావూద్, చిట్టిబాబు.జి రాజేశ్వరి, గణేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోసం అన్నదాన సత్రం కు వెళ్లే మార్గంలో రెడ్‌మ్యాట్ ఏర్పాటు

**భద్రాచలం, ఏప్రిల్ 6 డిడి9 వార్త**

భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు కీలక చర్యలు చేపట్టారు. భానుడి భగభగలతో పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా, ఆలయ మెట్ల నుంచి అన్నదాన సత్రం వరకు వెళ్లే మార్గంలో సోమవారం రెడ్‌మ్యాట్ ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వేసవి తీవ్రత పెరుగుతుండటంతో, దర్శనం ముగించుకున్న భక్తులు మండుటెండలో నేరుగా అన్నదానానికి వెళ్లే క్రమంలో పాదరక్షలు లేక అవస్థలు పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఆలయ మెట్ల దిగువ నుంచి అన్నదాన సత్రం వరకు ఈ ఎర్రటి మ్యాట్లను పరిచారు. ఈ సదుపాయం అందుబాటులోకి రావడంతో భక్తులు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందుతూ నేరుగా సత్రానికి చేరుకోవచ్చని ఆలయ వర్గాలు తెలిపాయి. అధికారుల ఈ నిర్ణయం పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్జీ1 గనుల్లో డీడీఎంఎస్ కమలేష్ చౌదరి పర్యటన

- ఏప్రిల్ 6 నుంచి 9 వరకు సాధారణ తనిఖీలు – విద్యుత్ భద్రతపై కీలక సూచనలు

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 06 (డిడి9 వార్త):**



డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీడీఎంఎస్) దక్షిణ మధ్య మండలం (హైదరాబాద్) ఎలక్ట్రికల్ విభాగం ఉప సంచాలకులు కమలేష్ చౌదరి, రామగుండం ఆర్జీ 1 పరిధిలోని పలు గనులను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు గెస్ట్ హౌస్‌కు చేరుకున్న కమలేష్ చౌదరికి ఆర్జీ1 జీఎం డి. లలిత్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 9 వరకు నాలుగు రోజులపాటు ఆయన ఈ ప్రాంతంలో సాధారణ తనిఖీలు నిర్వహించనున్నారు. తన పర్యటనలో భాగంగా జీడీకే 2, 2A గనులు మరియు ఉపరితల ఓసీ5 ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. గని కార్మికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా విద్యుత్ సంబంధిత ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేయనున్నారు. గనుల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ఓసీ5 ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, స్టాట్యూటరీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

- **తహశీల్దార్ కార్యాలయంలో అర్జీల స్వీకరణ**
- **తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

**భద్రాచలం, ఏప్రిల్ 6 (డిడి9 వార్త)**




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాచలం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తన చాంబర్‌లో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. భద్రాచలం రెవెన్యూ పరిధిలోని పలువురు బాధితులు తమ సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.

**త్వరితగతిన సమస్యల పరిష్కారం:**

ఈ ప్రజావాణిలో ప్రధానంగా గ్రామ పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ శాఖలకు సంబంధించి, అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోరుతూ మొత్తం 04 దరఖాస్తులు అందాయి. ఈ అర్జీలను పరిశీలించిన తహశీల్దార్.. రెవెన్యూ సంబంధిత సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్జీని తదుపరి చర్యల కోసం భద్రాచలం ఎంపీడీవోకు పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

**దళారులను ఆశ్రయించవద్దు:**

అనంతరం తహశీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇకపై ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో పనులు ఉన్నవారు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, నేరుగా ప్రజావాణి ద్వారా అధికారులను కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులు అందరూ ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్, విద్యుత్ శాఖ, ఐకేపీ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం వినతిపత్రం



- **సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం.**

**మణుగూరు.ఏప్రిల్ 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,ఆళ్లపల్లి మండలం పాతూరు గ్రామపంచాయతీకి చెందిన ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని సోమవారం నాడు మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కోరారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొగ్గెల సుజాత, గొగ్గెల నందిని మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొ

# ఆంధ్రలో కలిపిన 5 పంచాయతీలను తెలంగాణలో చేర్చాలి

- **వచ్చే నెలలో ఉద్యమ కార్యాచరణ.. టీజీఈజేఏసీ చైర్మన్ అమరనేని రామారావు**

**భద్రాచలం, ఏప్రిల్ 6 డిడి9 వార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక టీఎన్జీవోస్ భవన్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్కా నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ వెంకట పుల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ఉద్యోగుల పక్షాన పోరాటం:**

ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు పంచాయతీలను ఏపీలో కలపడం వల్ల స్థానిక ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాలు తెలంగాణ భౌగోళికతలో భాగమని, వాటిని తిరిగి రాష్ట్రంలో చేర్చుకునే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే దీనికి సంబంధించిన కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.

**ప్రజల మద్దతు అవసరం:**

ఈ పోరాటంలో ఆయా ప్రాంతాల ప్రజలు, ఉద్యోగస్తులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా బాధ్యులు రాజు ప్రసాద్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భూషణరావు, ఆదివాసీ రెడ్ల సంఘ వ్యవస్థాపకులు ముర్ల రమేష్, అంజిబాబు, సందీప్, అన్వర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**గోవిందరావుపేట, ఏప్రిల్ 6( డిడి 9 వార్త )**

భారతీయ జనతా పార్టీ, కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తును మలిచే శక్తివంతమైన జాతీయ ఉద్యమంగా ఎదుగుతోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ అన్నారు. బీజేపీ 47.వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో మార్క సతీష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, తేజ రాజు, సీనియర్ నాయకులు ధర్మారావు, మంజ నాయక్, మెరుగు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు బెల్లంపల్లి మురళి, జీవన్ అశోక్, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు బెల్లంపల్లి కృష్ణమోహన్, బూత్ అధ్యక్షుడు పూజారి శీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# లైటింగ్ ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలి..

- **సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.**

**మణుగూరు.ఏప్రిల్ 6 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు లైటింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదాలను నివారించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా వందలాది బొగ్గు లారీలు, ఇసుక లారీలు, ఇతర వాహనాలు తిరుగుతుంటాయని ముఖ్యంగా రాత్రి వేళల్లో లైటింగ్ లేకపోవడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మణుగూరు నుండి విజయనగరం వరకు లైటింగ్ ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమే అయినప్పటికీ, మిగతాది పూర్తి చేయకపోవడం సరికాదన్నారు. మణుగూరు నుండి జానంపేట వరకు లైటింగ్ ఏర్పాటు కోసం రెండు కోట్ల పైచిలుకు బి టి పి ఎస్ సి ఎస్ఆర్ నిధులు కేటాయించి, స్తంభాలు వేసి, లైన్లు లాగిన అధికారులు లైటింగ్ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. బి టి పి ఎస్, సిఎస్ఆర్ నిధుల కేటాయింపు కాంట్రాక్టర్ల కోసమా? ప్రజల ప్రయోజనాల కోసమా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి పెట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఆందోళన తప్పదన్నారు.

# బీఆర్ఎస్ నేతలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి ఏప్రిల్ 06 (డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అనారోగ్యంతో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు నేడు హాస్పిటల్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆయనకు మనోధైర్యం చెప్పి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాషబోయిన సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అదే యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, వారిని కూడా మాజీ మంత్రి పరామర్శించారు సుధాకర్ గారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు ఈ పరామర్శ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ఇంటర్నేషనల్' పేరుతో విద్య దందా?

- 9,10 వ తరగతులకు అనుమతులు లేవు
- కిస్మత్ పూర్ అక్షర స్కూల్‌పై సంచలన ఆరోపణలు
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ
- టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 06 (డిడి9 వార్త)



ఇంటర్నేషనల్ అనే బిరుదు పెట్టుకుని విద్యను వ్యాపారంగా మార్చుతున్నారా.? రాజేంద్రనగర్ మండల పరిధిలోని కిస్మత్‌పూర్ అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ చుట్టూ ఇదే ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి. అవసరమైన ప్రభుత్వ అనుమతులు పూర్తి స్థాయిలో లేకుండానే స్కూల్ నిర్వహణ సాగుతుండటం,అదే సమయంలో అడ్మిషన్లు ప్రారంభించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. 9,10వ తరగతులకు సరైన అనుమతులు లేకపోయినా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది."సెంట్రల్ సిలబస్"పేరిట ప్రచారం చేస్తూ,వాస్తవానికి స్టేట్ సిలబస్ అమలు చేస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఇంటర్నేషనల్" పేరుతో తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై స్థానిక విద్యార్థి సంఘాలు,ప్రజా సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.అనుమతుల్లేని స్కూల్‌కు ఎవరు బాధ్యత.? అంటూ విద్యాశాఖ అధికారులను నిలదీస్తున్నారు.విద్యార్థుల భద్రత,విద్యా ప్రమాణాలను పక్కనపెట్టి కేవలం లాభాల కోసం ఇలాంటి సంస్థలు నడుస్తున్నాయా అని ప్రశ్నిస్తున్నారు.ఇంత పెద్ద స్థాయిలో పాఠశాల నడుస్తుంటే సంబంధిత అధికారులకు తెలియదా.? లేక తెలిసీ తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నెలల తరబడి నోటీసులు ఇచ్చినా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అధికార యంత్రాంగంపై తీవ్ర విమర్శలకు దారితీసింది. "నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడమేనా.?" అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ తీవ్రంగా స్పందిస్తూ అధికారుల తీరుపై మండిపడ్డారు.అనుమతులు లేకుండా స్కూల్ నడపడం ఒక పెద్ద నేరం.అయినా అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి వదిలేయడం అత్యంత నిర్లక్ష్యం.ఇది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమే.వెంటనే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే స్కూల్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థి సంఘాల నేతలు మండల ఎంఈవోకు ఫిర్యాదు చేసి,స్కూల్‌పై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తాం అంటూ హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి వ్యవహారాలపై ప్రభుత్వం, విద్యాశాఖ వెంటనే స్పందించాలని రమేష్ స్థానికులు, ప్రజా సంస్థలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. ఉన్నతాధికారులకు నివేదించాం,అనుమతుల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు.గతంలో నోటీసులను సైతం జారీచేయడం జరిగింది. అనుమతులు వచ్చే వరకు ప్రతి నేల రూ.10 వేలు విద్యాశాఖకు చెల్లించేందుకు జరిమానా కూడా విధించడం జరిగింది. రూ.10 వేలు నెల రోజుల వరకు దాని తర్వాత నెలకు రూ.50 వేలు చెల్లించాలని హుకుం జారీచేయడం జరిగింది.9,10 వ తరగతులకు ఎలాంటి అనుమతులు లేవు,పైగా స్టేట్ సిలబస్ కు మాత్రమే అనుమతులు ఉన్నాయని గమనించాలి. తల్లిదండ్రులు అక్షర స్కూల్ మాటలు నమ్మి మోసపోవద్దు.గండిపేట మండలం విద్యాధికారి నిరంజన్.

# డాక్టర్ లేని దవాఖాన అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం







- నెలరోజుల క్రితం ప్రసూతి సెలవులో వెళ్లిన డాక్టర్
- నేల రోజులుగా రోగులకు నర్సులే దిక్కు
- రోగుల ప్రాణాలంటే లెక్కలేదా?
- ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేత మన్నే నవీన్ ముదిరాజ్

రాజేంద్రనగర్ ఏప్రిల్ 06 డిడి 9 వార్త

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ పరిధిలోని కిస్మత్‌పూర్ బస్తీ దవాఖాన పరిస్థితి అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. మెడికల్ ఆఫీసర్ ప్రసూతి సెలవులో ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయంగా డాక్టర్‌ను నియమించకపోవడంతో దవాఖానలో వైద్య సేవలు పూర్తిగా కుంగిపోయాయి. రోజూ పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నా,డాక్టర్ అందుబాటులో లేక నర్సులే చికిత్స అందిస్తూ పరిస్థితిని లాగిస్తున్నారు.నిపుణులైన వైద్యులు లేకపోవడంతో రోగులు సరైన చికిత్స పొందలేక ఇబ్బందులు పడుతున్నారు.అత్యవసర కేసుల్లో ఇతర ఆసుపత్రులకు వెళ్లడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారు.

**చిన్న సమస్యలకే గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది.**

"దవాఖాన ఉందంటే సేవలు ఉండాలి డాక్టర్ లేకపోతే అది దవాఖానేనా.?" అంటూ స్థానిక బిఆర్ఎస్ నేత మాజీ వార్డు సభ్యులు మన్నే నవీన్ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముందే తెలిసిన ప్రసూతి సెలవు నేపథ్యంలో కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బిఆర్ఎస్ నేత మన్నే నవీన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారుల తీరుపై మండిపడ్డారు.పేదల కోసం ఉన్న బస్తీ దవాఖానను నిర్లక్ష్యం చేయడం అమానుషం,వెంటనే ప్రత్యామ్నాయ డాక్టర్‌ను నియమించి పూర్తి స్థాయి వైద్య సేవలు అందించాలి. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే,ఈ నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరిస్తున్నారు.

**డాక్టర్ కొరతపై అధికారుల వివరణ – నేటి నుంచే కొత్త వైద్యురాలు సేవలు**

కిస్మత్‌పూర్ బస్తీ దవాఖానలో డాక్టర్ కొరతపై వచ్చిన విమర్శలకు గండిపేట్ మండలం మెడికల్ ఆఫీసర్ రాకేష్ ప్రసాద్ స్పందించారు. ఇప్పటి వరకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యురాలు ప్రసూతి సెలవులోకి వెళ్లడంతో,ఆమె స్థానంలో మరో వైద్యురాలిని నియమించడంలో కొంత జాప్యం జరిగినట్లు తెలిపారు. అయితే ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకున్నామని,నేటి నుంచి నిపుణురాలైన వైద్యురాలు దవాఖానలో అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ఇకపై రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,వైద్య సేవలు సక్రమంగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం వార్డు సభ్యురాలు బొంత రమణ

- పబ్లిక్ టాయిలెట్లకు బోర్ ఏర్పాటు.. తీరిన నీటి కష్టాలు

భద్రాచలం, ఏప్రిల్ 06 (డిడి9 వార్త)



స్థానిక మూడో వార్డు సాయిబాబా గుడి సెంటర్ వద్ద ప్రజల సౌకర్యార్థం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లకు ఎట్టకేలకు నీటి కష్టాలు తీరాయి. ఐటిసి సహకారంతో, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇక్కడ టాయిలెట్లు నిర్మించినప్పటికీ, నీటి సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన మూడో వార్డు సభ్యురాలు బొంత రమణ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామపంచాయతీ ద్వారా టాయిలెట్లకు బోర్ మంజూరు చేయించి, పనులను సత్వరమే పూర్తి చేయించారు. ఈ సందర్భంగా బోర్ పనులను ఆమె స్వయంగా పర్యవేక్షించి మాట్లాడారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ ప్రథమ కర్తవ్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. నీటి సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్న పోలీసులు

- టిప్పర్ యజమాని, డ్రైవర్,మధ్యవర్తులపై కేసు నమోదు
- అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలి
- ఎస్సై పొదిలి వెంకన్న

బోనకల్,ఏప్రిల్ 06,(డీడీ9 వార్త):



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మల్కాపురం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు,విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో రెండు టిప్పర్లు అనుమానాస్పదంగా కనిపించడంతో వాటిని ఆపి తనిఖీ చేయగా వాటిలో ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా అక్రమంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని మల్కాపురం గ్రామం నుంచి తెలంగాణకు ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించి రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించామన్నారు.ఈ ఘటనపై సంబంధిత టిప్పర్స్ యజమానులు,డ్రైవర్లతోపాటు, మధ్యవర్తులు మొత్తం 7గురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై పొదిలి వెంకన్న పోలీసులు హెచ్చరించారు.

# ఏజెన్సీ అభివృద్ధియే పోలీసుల లక్ష్యం





- ఐదు గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్
- ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ఆదివాసీలకు చేరవేస్తాం: ఏఎస్పీ వెల్లడి

భద్రాచలం ఏప్రిల్ 06 డిడి9 వార్త

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఏజెన్సీ గ్రామాల్లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ కమ్యూనిటీ హాళ్ళను ప్రారంభించడం జరిగింది.చర్ల మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన కుర్నపల్లి,బత్తినపల్లి,చెన్నాపురం మరియు దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప,ముల్కనపల్లి ఏజెన్సీ గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పలు కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా చర్ల మండలం బట్టిగూడెంలో జరిగిన గ్రామోత్సవ సభలో కూడా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్దే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని అన్నారు.ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని ప్రతి ఏజెన్సీ గ్రామానికి విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే వారికి కమ్యూనిటీ హాళ్ళను అందించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి సమస్యలున్న పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే,సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజువర్మ,దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ,సీఆర్పిఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న దండోరా ఉద్యమ కార్యకర్త



జనగామ ఏప్రిల్ 6(డిడి 9వార్త )
బ్యూరో

బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో, దండోరా ఉద్యమంలో విశిష్ట సేవలు అందించిన కార్యకర్తకు "దళిత రత్న" అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి కమిటీ చైర్మన్‌గా గౌరవ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించారు. గత 20 సంవత్సరాలుగా మాదిగ దండోరా ఉద్యమంలో నిస్వార్థంగా సేవలందిస్తూ, అధినాయకుల ఆదేశాలను శిరోధార్యంగా స్వీకరించి పనిచేస్తూ వచ్చిన ఆయన, ఉద్యమ బలోపేతానికి విశేష కృషి చేశారు. ఈ క్రమంలో ఎన్నో కేసులు,అవరోధాలు,అడ్డంకులు, అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ తన లక్ష్యాన్ని వదలకుండా ముందుకు సాగారు. జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు, అన్ని మండలాలు, గ్రామాల స్థాయికి ఉద్యమాన్ని విస్తరించేలా సంస్థాగతంగా నిర్మాణం చేపట్టడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామ స్థాయి నుంచి అంచెల అంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం MRPS జనగామ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దండోరా మేడి పాపన్నగారి నాయకత్వములో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి ప్రత్యేకంగా నిలిచింది. అలాగే, ఆర్టిస్ట్‌గా తన వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తూ, పెద్ద పెద్ద సభలు, సమావేశాల్లో వాల్ రైటింగ్ ద్వారా ఉద్యమానికి సేవలందించడం విశేషం. కుటుంబ బాధ్యతలను నిర్వహించుకుంటూనే ఉద్యమానికి అంకితభావంతో పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన కృషిని గుర్తించి "దళిత రత్న" అవార్డు అందించిన దండోరా ఉద్యమ పెద్దలు, నాయకులకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. సామాజిక న్యాయం సాధన కోసం, తన జాతి అభివృద్ధి కోసం ఇకముందు కూడా అధినాయకులు అప్పగించే ప్రతి బాధ్యతను కచ్చితంగా అమలు చేస్తానని స్పష్టం చేశారు. ఈ అవార్డును వ్యక్తిగత గౌరవంగా కాకుండా, మొత్తం దండోరా ఉద్యమానికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనకు ఈ గౌరవం దక్కేందుకు సహకరించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇ అవార్డు పొందినందుకు గ్రామ ప్రజలు సోషల్ మీడియాలో అభినందనలు తెలియజేశారు అదే విధంగా తను చదువు కొన్నటువంటి నీడిగొండ zphs హైస్కూల్ ఉపాధ్యాయులు శాలువతో సత్కారించి అభినందించారు

## స్వయం ఉపాధి పథకాలతోనే గిరిజనుల ఆర్థికాభివృద్ధి

- ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేయవద్దు
- ఐటీడీఏ గిరిజన దర్బార్‌లో పీఓ బి. రాహుల్ స్పష్టీకరణ

భద్రాచలం, ఏప్రిల్ 06 డిడి9 వార్త



గిరిజనులు ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, గిరిజన దర్బార్‌లో కేవలం ఉపాధి పథకాల కోసమే దరఖాస్తు చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన 'గిరిజన దర్బార్'లో ఆయన యూనిట్ ఆఫీసర్లతో కలిసి ఆదివాసీల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. గిరిజన దర్బార్‌లో కేవలం జీవనోపాధి పెంపొందించుకునే పథకాలకు మాత్రమే ప్రాధాన్యత ఉంటుందని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అర్జీల వెల్లువ..**

దర్బార్‌కు వచ్చిన దరఖాస్తుల్లో అత్యధికంగా పోడు భూముల సమస్యలు, ట్రైకార్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం, వ్యక్తిగత రుణాలు, చేపల సొసైటీల ఏర్పాటు వంటి విన్నపాలు ఉన్నాయి. వీటితో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం, సాగు భూముల్లో బోర్లు వేయడానికి అనుమతులు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ల ఏర్పాటు వంటి అంశాలపై గిరిజనులు అర్జీలు సమర్పించారు.

**ఆన్‌లైన్‌లో నమోదు..**

దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని, అర్హతను బట్టి విడతల వారీగా లబ్ధి చేకూర్స్తామని పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, గురుకులం ఆర్సీఓ అరుణకుమారి, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఏఓ సున్నం రాంబాబు, ఏపీఓ వేణుగోపాల్, అధికారులు లక్ష్మి నారాయణ, నాగేశ్వరరావు, గన్యా, హేమంత్, హరికృష్ణ, ఆదినారాయణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు కళల్లోనూ రాణించాలి: ఐటీడీఏ పీఓ రాహుల్





- గిరిజన విద్యార్థిని ఇర్పా స్వాతికి రూ. 22,500 ప్రోత్సాహకం
- కళాశాల అభివృద్ధికి రూ. 2 లక్షల చెక్కు అందజేత

భద్రాచలం, ఏప్రిల్ 06 (డిడి9 వార్త)

గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల విద్యార్థులు చదువుతో పాటు తమకు ఇష్టమైన కళలు, చిత్రలేఖనంపై దృష్టి సారించాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పిలుపునిచ్చారు. సోమవారం తన ఛాంబర్‌లో ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇర్పా స్వాతి గీసిన వివిధ రకాల చిత్రాలను ఆయన పరిశీలించి, ఆమె ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు.

**ట్రైబల్ మ్యూజియంలో పెయింటింగ్స్ ప్రదర్శన**

బీఏ ఫైనలియర్ చదువుతున్న ఇర్పా స్వాతి గీసిన చిత్రాలు అత్యంత సహజంగా, అందంగా ఉన్నాయని పీఓ కొనియాడారు. గిరిజన సంస్కృతి, పాత తరానికి సంబంధించిన విశేషాలతో కూడిన ఈ పెయింటింగ్‌లను గిరిజన మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచుతామని ఆయన వెల్లడించారు. విద్యార్థులు ఇటువంటి నైపుణ్యాలను పెంపొందించుకోవడం వల్ల భవిష్యత్తులో స్వయం ఉపాధికి బాటలు పడతాయని అభిప్రాయపడ్డారు.

**స్వయం ఉపాధి కోర్సులకు ప్రణాళికలు**

డిగ్రీ విద్యతో పాటు విద్యార్థులకు ఉపాధి కల్పించేలా ఈ విద్యా సంవత్సరం నుంచే వివిధ రకాల స్వయం ఉపాధి కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పీఓ తెలిపారు. అనంతరం, ఖమ్మం డిగ్రీ కళాశాల అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 2 లక్షల చెక్కును, అలాగే ప్రతిభ కనబరిచిన ఇర్పా స్వాతికి ప్రోత్సాహకంగా రూ. 22,500 చెక్కును అందజేశారు. స్వాతి తాను గీసిన 16 రకాల పెయింటింగ్‌లను ఈ సందర్భంగా పీఓకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఆర్సీఓ అరుణకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రజని, టీమ్ లీడర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# బంజరుపల్లి పాఠశాలకు ప్రొజెక్టర్ అందించిన ఎన్ఆర్ఐ

**డి డి 9 వార్త, ములుగు :**

ప్రవాస భారతీయులు తమ పుట్టిన గ్రామాలను అభివృద్ధి చేయడంలో పాలుపంచుకోవాలి అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ దనసరి సూర్య అన్నారు. ములుగు మండలం బంజరుపల్లి గ్రామంలో తన తండ్రి గారు అయిన స్వర్గీయ పురం సంజీవరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సంస్మరణ సమావేశంలో శ్రీ సూర్య పాల్గొని బంజరుపల్లి ప్రాథమిక పాఠశాలకు పురం సురేష్ ప్రొజెక్టర్ ను బహుమానంగా ఇవ్వడాన్ని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా, పురం కుటుంబీకులు గతంలో ఇట్టి ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇవ్వడాన్ని గ్రామస్థులు గుర్తు చేసుకోవడం జరిగింది. ఇప్పుడు వారి వారసులు అయిన శ్రీ పురం సురేష్ తన తండ్రి ఆశయాలకనుగుణంగా , వారి దాతృత్వ గుణమును కొనసాగి




స్తూ.. గ్రామంలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మరోసారి ముందుకు రావడం జరిగింది. ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న వారి కుమారుడు పురం సురేష్, విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ బోధన అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రొజెక్టర్ ను అందజేశారు. ఈ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులు సులభంగా పాఠాలను అర్థం చేసుకోవడంతో పాటు, కొత్త విషయాలను ఆసక్తిగా నేర్చుకునే అవకాశం కలుగుతుంది.ఇంతేకాక విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల రూపకల్పనకై తమ వంతు సహకారం అందిస్తామని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కంచం రఘు, ఉపసర్పంచ్ దాసరి గంగయ్య, వార్డు సభ్యులు తప్పట్ల గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రిపల్లి శ్రీలత, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్,వార్డు మెంబర్లు ,కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు ఈ సందర్భంగా పురం సురేష్ ని శాలువ తో సన్మానించి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు విద్యా పురోగతికి ఇటువంటి సేవలు మరింత ప్రేరణ కలిగిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# నాణ్యతమైన ఆహారంతోనే మెరుగైన జీవనం సాధ్యం

- **ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలి**
- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఈట్ రైట్ వాక్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జెండా ఊపి ప్రారంభించారు ఈ ఈట్ రైట్ వాక్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలను చేపడుతుందని ఇందులో భాగంగా ఏప్రిల్ 6వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి డివిఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఈట్ రైట్ వాక్ ను అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు మనం తీసుకునే ఆహారం మన ఆరోగ్యంపై దాదాపు 90 శాతం ప్రభావం చూపుతుందని, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఉత్తమ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలిపారు ప్రతిరోజు ప్రజలు రోజువారి




కార్యక్రమాల హడావిడిలో పని భారంతో కూడిన జీవనశైలిలో సతమతమవుతూ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అందుబాటులో బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల చిన్న వయస్సు లోనే క్యాన్సర్ గుండెపోటు వంటి ప్రమాదకర వ్యాధులు పెరుగుతున్నాయని అనారోగ్య సమస్యలు ఉత్పన్నమ వుతున్నాయని పేర్కొన్నారు పొంచి ఉన్న అనారోగ్య ఉపద్రవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆహారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు ఆహారమే మహాభాగ్యం అనే అంశాన్ని గుర్తు చేసుకుంటూ జంక్ ఫుడ్ స్వస్తిపలుకుతూ తాజా కూరగాయలు వేడి భోజనం ఇంట్లోవంటకాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలు రోజువారీ జీవితంలో పండ్లు, కూరగాయలు అధికంగా తీసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు తినుబండారాలు భోజనశాలలు అల్పాహార కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని భోజన తయారీ ఉపయోగించే ముడి సరుకుల నాణ్యత ప్రమాణాలను జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి డిఎంహెచ్ఓ గోపాలరావు డిసిహెచ్ జగదీశ్వర్ డిఆర్డిఓ శ్రీనివాస్ డిపిఓ వెంకయ్య సిహెచ్ సి వైద్యాధికారి సురేష్ మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ మహిళా సంఘాల సభ్యులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు సంబంధిత అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ వేడుకలు

- **దేశం పట్ల ప్రేమ,దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు**
- **బిజెపి పార్టీ మండల సెక్రెటరీ వన్నం శ్రీనివాస్**

**కొత్తూరు 6 ఏప్రిల్ డిడి 9 వార్త ప్రతినిధి**

దేశం పట్ల ప్రేమ,దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తుందని బిజెపి పార్టీ మండల సెక్రెటరీ వన్నం శ్రీనివాస్ అన్నారు.భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో పార్టీ వేడుకలను అత్యంత ఘనంగా



నిర్వహించారు.కొత్తూరు మండల జనరల్ సెక్రెటరీ వన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 11వ బూత్ అధ్యక్షుడు వనం జంగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఆమడ పురం నరసింహ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రమేష్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా కార్యదర్శి కుమార్ నాయక్ కొత్తూరు మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,మండల జనరల్ సెక్రెటరీ గణేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య,ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,సంఘం శివకుమార్,వనం వీరేందర్, శ్రావణ్,వనం యాదయ్య, మామిడి హరీష్ రెడ్డి,కమ్మరి పెంటయ్య,వీర్లపల్లి రంజిత్, వన్నం మహేష్, గడ్డమీది కుమార్, వన్నం ప్రభాకర్, టిల్లు, పందు పాల్గొని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న చిన్న పిల్లలకు మిఠాయిలు పంచి వారితో కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా బిజెపిలో భూక్య మార్క్

- **పార్టీ అంటే అతడికి ప్రాణం**
- **గాడ్ ఫాదర్ గరికపాటి ఆశీస్సులతో ముందుకు**
- **కార్యకర్త నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా**
- **బిజెపిలోకి ఆయన రాకతో పార్టీ పటిష్టత**
- **తృటిలో చేజారిన ఎమ్మెల్యే టికెట్**
- **బిజెపి పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తా**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్**



**డి డి 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన భూక్య జవహర్లాల్ బిజెపి పార్టీ పటిష్టతకు అహర్నిశలు పాటుపడుతున్నారు. ఆయన సేవలను గుర్తించిన తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం తగిన గుర్తింపును ఇస్తుంది. అందులో భాగంగానే ఇటీవల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియామకం చేయడం జరిగింది. నిబద్ధతకు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న ముఖ్య జవహర్లాల్ ములుగు జిల్లా ప్రజల్లో తనకంటూ మంచి గుర్తింపు పొందారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గానికి టికెట్ ఆశించిన జవహర్ లాల్ కు తృటిలో తప్పింది. గతంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన జవహర్లాల్ తన గాడ్ ఫాదర్ గరికపాటి నేతృత్వంలో 2018లో బిజెపిలో చేరారు. ఇక అప్పటినుండి బిజెపి అంటే అభిమానం పెంచుకొని రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం అప్పగించిన ప్రతిపక్ష కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తూ పార్టీకి ఎనలేని గుర్తింపు తీసుకురావడం జరిగింది. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులకు పూర్తి మద్దతునిచ్చి వారి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయడం జరిగింది. బిజెపిలో చేరిన జవహర్లాల్ సామాన్య కార్యకర్త నుండి వెంకటాపూర్ మండల అధ్యక్షునిగా పనిచేశారు. పార్టీ పట్ల అతనికున్న ప్రత్యేక గమనించిన అగ్ర నాయకత్వం ములుగు జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడిగా నియామకం చేశారు. భూక్య జవహర్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం గతంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా నియమించారు. ప్రస్తుతం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పదవి బాధ్యతలు అప్పగించి అతనికి తగిన గుర్తింపు ఇచ్చారు. వెంకటాపూర్ మండల జడ్పిటిసిగా పోటీచేసి 6000 ఓట్లను సాధించి ఓటమి పాలయ్యారు. అలాగే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నల్లగుంట గ్రామ సర్పంచ్గా తన భార్య భూక్యలతను బరిలో నిలిపి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ములుగు అసెంబ్లీ స్థానానికి బిజెపి పార్టీ నుండి టికెట్ ఆశించి, రాకపోయినా పుటికీ పోటీలో ఉన్న ప్రహ్లాదు గెలుపుకు పూర్తిస్థాయిలో కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన డిడి 9 వార్త తో మాట్లాడుతూ బిజెపి పార్టీ పటిష్టతకు అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు, జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావుకు, ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాంకు, మండల నాయకత్వానికి కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సీతక్కని విమర్శిస్తే సహించేది లేదు

- **కాంగ్రెస్ పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షురాలు కుసుమ సునీత**

**డి డి 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్క పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు కుసుమ సునీత అన్నారు. ఇటీవల పత్రికల్లో సీతక్క పై వస్తున్న కథనాలపై ఆమె స్పందించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల మేడారంలో జరిగిన బాలుడి విషాదకర సంఘటనపై సీతక్క వెంటనే స్పందించారని కుటుంబాన్ని పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సహకారం అందించారని ఆమె తెలిపారు. అధికారం కోల్పోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రి సీతక్కను విమర్శించడమే పనిగా పెట్టుకుందని, రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని ఆమె విమర్శించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ములుగు ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని, విమర్శించే హక్కు మీకు లేదని ఆమె పేర్కొన్నారు. మేడారం జాతర అభివృద్ధికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మంత్రి సీతక్క పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.